# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVII YEAR OF OUR LORD JESUS CHRIST, FEBRUARY 2022 NO. 3




**పరిశుద్ధ గ్రంథము**

దయతో ఈ వాక్యభాగమును
కంఠస్థము చేయండి
దేవుని స్తుతించుడి!

కీర్తనలు 20 : 1-9

1. ఆపత్కాలమందు యెహోవా
నీకుత్తరమిచ్చునుగాక యాకోబు దేవుని నామము
నిన్ను ఉద్ధరించును గాక.
2. పరిశుద్ధ స్థలములోనుండి ఆయన నీకు
సహాయము చేయును గాక సీయోనులోనుండి
నిన్ను ఆదుకొనును గాక.
3. ఆయన నీ నైవేద్యములన్నిటిని జ్ఞాపకము
చేసికొనును గాక నీ దహనబలులను అంగీకరించును
గాక.
4. నీ కోరికను సిద్ధింపజేసి నీ ఆలోచన యావత్తును
సఫలపరచునుగాక.
5. యెహోవా నీ రక్షణనుబట్టి మేము జయోత్సాహము
చేయుచున్నాము మా దేవుని నామమునుబట్టి
మా ధ్వజము ఎత్తుచున్నాము
నీ ప్రార్థనలన్నియు యెహోవా సఫలపరచునుగాక.
6. యెహోవా తన అభిషిక్తుని రక్షించునని
నా కిప్పుడు తెలియును రక్షణార్థమైన తన
దక్షిణహస్తబలము చూపును తన
పరిశుద్ధాకాశములోనుండి అతని కుత్తరమిచ్చును
7. కొందరు రథములనుబట్టియు కొందరు
గుఱ్ఱములను బట్టియు అతిశయపడుదురు
మనమైతే మన దేవుడైన యెహోవా నామమును
బట్టి అతిశయపడుదుము.
8. వారు క్రుంగి నేలమీద పడియున్నారు,
మనము లేచి చక్కగా నిలుచుచున్నాము.
9. యెహోవా, రక్షించుము మేము మొఱ్ఱ
పెట్టునప్పుడు రాజు మాకుత్తరమిచ్చును గాక.

## ఎందుకు యేసుక్రీస్తు వంశావళి అబ్రాహాము మరియు దావీదులకు మాత్రమే ముందుగా ఉంటుంది?

(Why the genealogy of Jesus Christ Precedes Abraham and David only ?)

**సహోదరుడు. యమ్. పాల్‌రాజ్**

మత్తయి 1:1 ఈవిధముగా చెబుతుంది. అబ్రాహాము కుమారుడగు దావీదు కుమారుడైన యేసుక్రీస్తు వంశావళి గ్రంథము. యేసుక్రీస్తు వంశావళి అబ్రాహాముతో ప్రారంభమై యోసేపు వరకు 42 తరములను కలిగియున్నది. అయితే 42 తరములలో నుండి, దేవుడు మూడు తరములనే ఎన్నుకొన్నాడు అవేవనగా అబ్రాహాము, దావీదు మరియు యేసుక్రీస్తు. కాబట్టి, పైన చెప్పబడిన మూడు పేర్లు చాలా ప్రాముఖ్యమైనవి. అవును, ఈ పేర్లు ప్రత్యేకమైనవి మరియు ఎంతో ప్రాముఖ్యమైనవి! మూడు ప్రధానపేర్లు అయిన అబ్రాహాము, దావీదు మరియు యేసుక్రీస్తు అను వీరిని పూర్తి వివరములతో చూద్దాము.

### అబ్రాహాము!

అబ్రాహాము తెరహు కుమారుడు, కల్దీయుల దేశములోని మెసపొతోమియ నివాసి. ఆ దేశమంతయు విగ్రహారాధికులతో నిండియున్నది. అయినను నీతిమంతుడైన అబ్రామును ఎన్నుకొనుటకు ప్రభువు సంతోషించాడు మరియు దూరదేశమునకు పిలిచాడు. అతనిని గొప్పగా చేయుదునని మరియు అతని ద్వార సమస్త వంశములను ఆశీర్వదిస్తానని ప్రభువు వాగ్దానము చేశాడు (ఆది.... 12 : 1-3. అపొస్తలులు... 7: 2-4). పిలుపు అబ్రామునకు అయినను, అతని తండ్రి దానిని అందుకొని అబ్రామును, అతని భార్యయైన శారాయిని మరియు మనుమడైన లోతును తీసుకొని కనానుకు వెళ్లే మార్గములో కల్దీయుల దేశములో ఉన్న ఊరునకు నడిపించాడు. వారు హారానులో 30 నుండి 40 సంవత్సరముల వరకు నివసించి సంపదను సంపాదించుకున్నారు. తెరహు మరణించి నప్పుడు, దేవుడు మరల అబ్రామును పిలిచాడు (ఆదికాండము 12 : 1-3) దేవుడు తనను మాత్రమే పిలిచినప్పటికి, అబ్రాము తన భార్యతో పాటు లోతును కూడ తీసుకొనిపోయాడు! దేవునిచేత ఇవ్వబడిన పిలుపునకు వ్యతిరేకముగా అబ్రాము చేశాడు. దేవుడు అబ్రాముతో సంతోషముగా లేడు. అబ్రాము లోతుతో సహవాసము కలిగియున్నట్లయితే దేవుడు ఆశీర్వదించడు. ఇక్కడ దృష్టి మళ్లిపోతుంది. అది కుటుంబమైన లేక వ్యాపారమైన. అయినప్పటికి దేవుడు అబ్రాముతో ఉన్నాడు. కుటుంబము కనానులో ప్రవేశించి షెకెములో స్థిరపడ్డారు. అతడు బేతేలునకు వెళ్లి తన గుడారమును అక్కడ వేశాడు. దేవుడు అబ్రామునకు ప్రత్యక్షమై అతని సంతానమునకు కనానీయుల దేశమును ఇస్తానని చెప్పాడు (ఆదికాండము 12 : 7).

అబ్రాము పశుసంపద, వెండి మరియు బంగారములో ఐశ్వర్యవంతుడైయుండెను. దినములు గడచిన తరువాత, అబ్రాము మరియు లోతులు విస్తారమైన సంపదచేత ఆశీర్వదించబడ్డారు.

...... తరువాయి భాగము 3వ పేజిలో

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)



(ECHO GROUP)

## *from your dearly beloved brother...*

**........నా జనులగు ఇశ్రాయేలీయులను నేను చెరలోనుండి రప్పింతును..... (ఆమోసు 9 : 14).**



### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.

**CHIEF EDITOR**
Angeline Selvakumari Henry, M.A., M.Ed.

**MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**ADMINISTRATION**
Bro. N. Prakasam, M.A., General Manager

**EDITORIAL BOARD**
Sis. Jesy Veena Sam
Bro. M. Paulraj, M.A., B.Ed.
Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.

**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 95661 31858

**E.mail ID**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

ప్రభువునందు ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు నామము మహిమపరచబడునుగాక. ప్రతిధ్వనించుపిలుపైన ఈ మాసపత్రిక ద్వార మేము ఆయన నామములో మీకు శుభములు తెలియజేయుటకు సంతోషించుచున్నాము.

డిశంబర్ 2021 మరియు జనవరి 2022 నెలలలోని మా కార్యక్రమములన్నిటిని దేవుడు ఆశీర్వదించాడు. మేము ఆశ్చర్యకరమైన క్రిస్మస్ మరియు నూతన సంవత్సర సభలను కలిగియుంటిమి అంతేకాకుండ సండేస్కూలు పిల్లల పరిచర్య, హింది భాషలో నెహెమ్యా బైబిల్ కళాశాల ఆన్‌లైన్ కోర్సును కలిగియుంటిమి.

జనవరి 03, 2022వ తేదిన ప్రారంభము చేసిన మా హింది ఆన్‌లైన్ కోర్సును మా ప్రభువు ఆశీర్వదించాడు. అనేకమంది విద్యార్థులు ప్రవేశించారు మరియు ఈ ఆన్‌లైన్ కోర్సు రెగ్యులర్ కోర్సులను చదువుకొనుటకు అవకాశములేని ఉత్తర భారతదేశములోని హింది మాట్లాడే ప్రజల ఉపయోగము నిమిత్తమై నిర్వహించబడుచున్నది.

దేవుడు మా సండేస్కూలు పరిచర్యను నిర్వహించుటకు నాయకుల సమూహమును అనుగ్రహించాడు. సమూహము యొక్క చిత్రమును క్రింద తెలియజేయడము జరిగినది. దయచేసి మీ ప్రార్థనలలో వారిని జ్ఞాపకము చేసుకొనుము.



మేము ప్రత్యేకముగా నెహెమ్యా బైబిల్ కళాశాల చైర్మెన్ మరియు మా ప్రియమైన కాపరియైనటువంటి యమ్. ముత్తు మరియు ప్రతిధ్వనించు పిలుపు ఉపసంపాదకుడైన సహోదరుడు యమ్. పాల్‌రాజ్ అను వీరిద్దరు దేవుని తాకిడిచేత వేగముగా కోలుకోవాలని ప్రార్థించుటకు కోరుకొనుచున్నాము. మా అనేక కార్యక్రమములకు వారు స్థంభములైయున్నారు.

మేము మీ కొరకు ప్రార్థనచేస్తున్నాము మరియు మీ జీవితములో గొప్ప సంగతులు సంభవించాలని కోరుకొనుచున్నాము.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్**

**(+91) 98412 71858 / 98410 71858, E.mail : samselvaraj333@gmail.com**

**Our Ministries:** ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ◘ BIBLECOR - Postal Courses (3 languages) ◘ Online Courses ◘ Theological Correspondence Courses (2 languages) ◘ Church Planting ◘ Nehemiah Bible Colleges ◘ Gospel Printing Press ◘ Great Commission Partners ◘ St. Paul's Matriculation School ◘ Crusades ◘ Community Development

1వ పేజి తరువాయి భాగము.....

వారి పశువుల కాపరులు తరచుగా పోట్లాడు కొనేవారు. కాబట్టి, వారు సమాధానపూర్వకముగా వేరు వేరుగా ఉండాలని అనుకున్నారు. లోతు యొర్దాను ప్రాంతములో ఉన్న సొదొమ మరియు గొమొఱ్ఱా అను నీళ్లపారు దేశమును ఎన్నుకొన్నాడు. సొదొమ మరియు గొమొఱ్ఱా రాజులకు వ్యతిరేకముగా ఐదుమంది రాజులు వచ్చి లోతును, అతని భార్యను మరియు అతనికి సంబంధించినవాటిని తీసికొనిపోయారు. లోతు కూడ చెరపట్టబడ్డాడని అబ్రాహాము విన్నప్పుడు, అతడు శిక్షణ పొందినటువంటి 318 మంది దాసులను తీసుకొని దాను వరకు వారిని వెంబండించెను. అబ్రాము మరియు అతని సైన్యము రాత్రివేళ వారికి వ్యతిరేకముగా వెళ్లి దాడిచేసి దమస్కు వరకు వారిని వెంబండించిరి మరియు స్త్రీ, పురుషులందరిని లోతును మరియు వారికి సంబంధించిన వారినందరిని తిరిగి తీసుకొని వచ్చెను.

తిరిగివచ్చుచున్న సమయములో, షాలేము రాజు మరియు సర్వోన్నతుడైన దేవునికి యాజకుడైన మెల్కీసెదెకు ఆహారము మరియు నీరును అబ్రామునకు తీసుకొనివచ్చి అతనిని ఆశీర్వదించాడు. అబ్రాము అన్నిటిలో అతనికి పదియవ భాగమును ఇచ్చాడు (ఆదికాండము 14 : 16-20).

## ఎవరు ఈ మెల్కీసెదెకు?

మెల్కీసెదెకు షాలేము రాజు మరియు సర్వోనతుడి యాజకుడు. అబ్రాము తనకు సంబంధించిన వాటియన్నిటిలో పదియవ భాగమును ఇచ్చాడు. అతని పేరు నీతి రాజు అని కూడ అనువాదము చేయబడినది అంతేకాకుండ షాలేము రాజు అనగా సమాధాన రాజు అని కూడ అనువాదము చేయబడినది. అతడు తలిదండ్రులు లేనివాడు, వంశావళి లేనివాడు లేక ఆదియు అంతము లేనివాడు, దేవుని కుమారుడివలె ఉండినవాడు. అతడు యాజకునిగా నిరంతరము కొనసాగును. ఇట్లు అతడు నీతిరాజు మరియు సమాధానపు రాజుగా దేవునిచేత నియమించబడ్డాడు. అంతేకాకుండ, దేవునిచేత ఎన్నుకొనబడిన గొప్పవాడైన అబ్రామును ఆశీర్వదించుటకు దేవునిచేత నియమించబడిన వ్యక్తి. మిగిలిన ఇద్దరైన టువంటి దావీదు మరియు యేసుక్రీస్తు మెల్కీసెదెకుచేత ఆశీర్వదించబడినట్లుగా కనిపించక పోయినప్పటికి, వారు రాజుగా మరియు యాజకునిగా అనగా ఒక ప్రత్యేక లక్షణముగా రెండు పనులను నెరవేర్చారు.

## రాజులు మరియు యాజకులు!

దేవుని రాజ్యములో, ప్రభువైన యేసుక్రీస్తు మనలను తండ్రియైన దేవునికి రాజులనుగాను మరియు యాజకులనుగాను చేయును (ప్రకటన..... 1 : 6). మనము ఎంతటి గొప్ప అవకాశమును కలిగియున్నాము?

రాజైన దావీదు రాజు మరియు యాజకుని యొక్క బాధ్యతలను నెరవేర్చాడు. రాజుగా అతడు ప్రభువు మందసమును యెరూషలేమునకు తీసుకొని వచ్చాడు. ఆ సమయములో ఆ మందసమును సైనికులు తమ భుజములమీద మోసుకొని వస్తున్నప్పుడు దానియెదుట అతడు నాట్యము చేశాడు. రాజైన దావీదు తన రాజ వస్త్రములను తీసివేసి నన్నని ఏఫోదును ధరించుకొని ప్రభువుయెదుట తనను తాను తగ్గించుకొనెను. ఏఫోదు యాజకునికి సంబంధించినది. దావీదు దహనబలిని మరియు సమాధాన బలిని అర్పించాడు. తరువాత మందసము దావీదు చేత నిర్మింపబడిన యెరూషలేములోని ప్రత్యక్షపు గుడారములో ఉంచబడెను (2 సమూయేలు 6 : 13-15). దావీదు రాజు మరియు యాజకునిగా బాధ్యతలు నెరవేర్చినప్పటికి, అతని రాజ్యము ఎప్పటికి సమాధానమును కలిగియుండలేదు ఏలయనగా అతడు ఎల్లప్పుడు యుద్ధములో పాలివాడై యుండెను. వాస్తవమునకు, దావీదు యుద్ధములో విస్తారమైన రక్తమును చిందించిన కారణముచేత తనకు ఆలయమును కట్టించుటకు దేవుడు దావీదునకు అనుమతిని ఇయ్యలేదు.

## ప్రభువైన యేసుక్రీస్తు!

జెకర్యా 9:9 నందు, మనము యేసును రాజుగా చూస్తాము మరియు హెబ్రీ 7 : 16,17నందు మనము యేసును యాజకునిగా చూస్తాము. వేయియేండ్ల పరిపాలనలో ఆయన రాజు మరియు యాజకునిగా రెండు కార్యములను నెరవేర్చును. రాజైన దావీదు ప్రవచనాపూర్వకముగా క్రిందివిధముగా చెప్పాడు, మెల్కీసెదెకు క్రమము చొప్పున నీవు నిరంతరము యాజకుడవై యున్నావు (కీర్తనలు 110 : 4).

## నూతన నిబంధన యొక్క పంస్థ!

అబ్రాము తొంబదితొమ్మిది యేండ్లవాడైనప్పుడు యెహోవా అతనికి ప్రత్యక్షమై- నేను సర్వశక్తిగల దేవుడను, నా సన్నిధిలో నడుచుచు నిందారహితుడవై యుండుము అని చెప్పాడు. ఇది అబ్రామునకు వాస్తవముగా ఒక హెచ్చరిక ఏలయనగా అతనికి వాగ్దాన పుత్రుడిని అనుగ్రహిస్తాడని దేవుడు చెప్పినప్పటికి వేచియుండక అవిధేయతను చూపాడు. అబ్రాము క్రిందనున్న నిర్లక్ష్యములను కలిగియుండెను, కాబట్టి వాగ్దానము ఆలస్యమాయెను.

1. కరవు కనాను దేశములో సంభవించినప్పుడు, అబ్రాము శారాయిని మరియు లోతును తీసుకొని ఐగుప్తు దేశమునకు వెళ్లాడు. అక్కడ అతడు శారాయికి తనను గురించి అన్న అని చెప్పమని చెప్పాడు ఏలయనగా శారాయి చాల అందముగా ఉండెను గనుక ఐగుప్తీయులు ఆమెను తీసుకొని పోవుదురేమో అని భయపడ్డాడు. శారాయిని ఫరో యొక్క యువరాణులు ఫరో దగ్గరకు తీసుకొని పోయారు. ఆమె కొంతకాలము రాజ భవనములో ఉండెను. అబ్రాము శారాయిని బట్టి ఫరోచేత చక్కగా చూడబడి పశుసంపద, స్త్రీ మరియు పురుష దాసులను పొందుకున్నాడు. దాసులలో హాగరు కూడ ఒకతె. ప్రభువు ఫరోను తెగులుతో మొత్తాడు. ఫరో తన పాపమును గ్రహించి అబ్రామును మరియు అతని ప్రజలను వెళ్లగొట్టాడు.


## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. **"ECHO OF HIS CALL EDUCATIONAL TRUST"** అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |

అతడు శారాయిని వెనక్కి ఇచ్చివేశాడు. ఐగుప్తునకు వెళ్లకమునుపు అబ్రాము దేవుని యొద్ద విచారణచేయలేదు.

2. తరువాత ప్రభువు అబ్రామునకు ప్రత్యక్షమై ఆశీర్వదిస్తానని చెప్పాడు. అందుకు అబ్రాము ప్రభువైన యెహోవా నా కేమి యిచ్చిననేమి? నేను సంతానము లేనివాడనై పోవుచున్నానే, దమస్కు ఎలీయెజెరే నా యింటి ఆస్తికర్త యగును గదా మరియు అబ్రాము ఇదిగో నీవు నాకు సంతానమియ్యలేదు గనుక నా పరివారములో ఒకడు నాకు వారసుడగునని చెప్పగా యెహోవా వాక్యము అతని యొద్దకు వచ్చి ఇతడు నీకు వారసుడు కాడు, నీ గర్భవాసమున పుట్టబోవుచున్నవాడు నీకు వారసుడగునని చెప్పెను మరియు ఆయన వెలుపలికి అతని తీసికొనివచ్చి నీవు ఆకాశ మువైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతనైతే లెక్కించుమని చెప్పి నీ సంతానము ఆలాగవునని చెప్పెను ( ఆది.... 15 : 1-5). అతడు 75 సంవత్సరముల వయస్సు కలిగియున్నప్పుడు వాగ్దానమును పొందు కున్నాడు.

3. వాగ్దాన పుత్రుడు జన్మించడము ఆలస్యమైన కారణముచేత, భార్యభర్తలిద్దరు వేచియుండలేక పోయారు. శారాయి తన దాసురాలైన హాగరును తీసుకొని ఆమెను అబ్రామునకు ఇచ్చెను. అతడు దానిని త్రోసివేయలేదు! అతడు ఆమెను కూడడము వలన 86 సంవత్సరముల వయస్సులో అతడు ఒక కుమారుని కని అతనికి ఇష్మాయేలు అను పేరు పెట్టెను.

దేవుడు సంతోషించలేదు. అబ్రాము 99 సంవత్సరముల వయస్సునకు వచ్చువరకు దేవుడు అతనితో మాట్లాడలేదు. మరొక అమ్మాయిని వివాహము చేసుకొనుట అనేది ఆ దినములలో పాపముగా లెక్కించబడలేదు. అయితే దేవునిచేత ఎన్నుకొనబడిన అబ్రాము ఒక ప్రత్యేకమైన పనికి కథానాయకుడిగా ఉండెను. ఇక్కడ అబ్రాము దేవునికి లోబడలేదు.

కాబట్టి, దేవుడు అబ్రామును తన యెదుట నిందారహితుడిగా ఉండమని చెప్పాడు. ప్రభువు నిబంధనను ప్రవేశపెట్టి మగపిల్లలందరు మరియు అతని సంతతివారందరు పుట్టిన తరువాత 8వ దినమున సున్నతి చేసుకోవాలని ఆజ్ఞాపించాడు. ప్రజలు వేదనలో ఉన్నప్పుడు ఈ నిబంధన ప్రవేశపెట్టబడినది. నిబంధన ప్రకారముగా, ప్రభువు అతనిని విస్తారముగా అభివృద్ధిచేయును. అతడు అనేక జనములకు తండ్రి కాబోవుచున్నాడు కావున దేవుడు అతని పేరును అబ్రామునుండి అబ్రాహాముగా మార్చడము జరిగినది. శారాయి శారాగా పిలువబడినది ఏలయనగా ఆమె జనములకు తల్లియై యుండును, జనముల రాజులు ఆమెవలన కలుగుదురని దేవుడు అబ్రాహాముతో చెప్పెను ( ఆదికాండము 17 : 1-16). ప్రభువుచేత వాగ్దానము చేయబడిన ప్రకారముగా, శారా మగబిడ్డకు జన్మనిచ్చి అతనికి ఇస్సాకు అని నామకరణము చేసినది. ఆ సమయములో, అబ్రాహాము 100 యేండ్లు మరియు శారా 90 యేండ్లు కలిగియుండెను! దేవునికి అసాధ్యమైనది ఏమియు లేదు!

## గొప్ప పరీక్ష!

ఇప్పుడు దేవుడు అబ్రాహామును పరీక్షించుటకు కోరుకున్నాడు. ప్రభువు- నీకు ఒక్కడైయున్న నీ కుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసికొని మోరీయా దేశమునకు వెళ్లి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒకదానిమీద దహనబలిగా అతని అర్పించుమని చెప్పెను. ఈ వార్త ఇతని తలమీద పిడుగుగా పడియుండవలసినది. అయితే అతడు కుమారుడిని ఇచ్చిన దేవుడు అతనికి అన్యాయము చేయడని నిశ్చయతను కలిగి యుండెను.

అబ్రాహాము తన ప్రయాణమును తన కుమారుడిని తీసుకొని ప్రారంభము చేశాడు మరియు కట్టెలను దహనబలి అర్పించుటకు అగ్నిని తీసుకొని వెళ్లెను. తండ్రి మరియు కుమారుడు పర్వత శిఖరమునకు చేరుకున్నారు, అప్పుడు ఇస్సాకు తన తండ్రియైన అబ్రాహాముతో - దహనబలికి గొఱ్ఱెపిల్ల ఎక్కడ అని అడిగాడు? అబ్రాహాము- కుమారుడా, దహనబలికి గొఱ్ఱెపిల్లను దేవుడే చూచుకొనునని చెప్పాడు.

బలిపీఠము కట్టబడినది, అబ్రాహాము తన కుమారుడిని బంధించి దానిమీద ఉంచాడు! అబ్రాహాము తన చేతిని చాపి తన కుమారుడిని దహనబలిగా అర్పించుటకు తన కత్తిని దూసిన పుడు, ప్రభువు దూత అబ్రాహామును పిలిచి, అబ్రాహామా, అబ్రాహామా, ఆ చిన్నవానిమీద చెయ్యి వేయకుము, అతని నేమియు చేయకుము, నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెను తీయలేదు గనుక నీవు దేవునికి భయపడువాడవని యిందువలన నాకు కనబడుచున్నదనెను. బైబిల్ సెలవిచ్చునదేమనగా, దేవుడు అబ్రాహాము కుమారుడిని అడిగినపుడు, మృతులను సహితము లేపుటకు దేవుడు శక్తిమంతుడని యెంచినవాడై, తన యేక కుమారుని అర్పించి, ఉపమానరూపముగా అతనిని మృతులలోనుండి మరల పొందెను (హెబ్రీ 11 :17-19). అబ్రాహాము దేవునియందు విశ్వాసముంచాడు అది అతనికి నీతిగా ఎంచబడెను (గలతీ.... 3 : 6). మరియు దేవుడు విశ్వాసులకు తండ్రిగా అబ్రాహామును చేశాడు.

దేవునిచేత కలుగజేయబడిన మొదటి మనుష్యుడైన ఆదాము అవిధేయతవలన విఫలమయ్యాడు. నోవహు తరము మరియు అతని సంతతి విఫలమయ్యారు (నోవహు నీతిమంతుడు).

...... తరువాయి భాగము 6వ పేజిలో


## నెహెమ్యా బైబిల్ రెషిడెన్షియల్ / సాయంకాల కళాశాల,

వెలచ్చేరి / చేపక్ మరియు సంతోషపురమ్, చెన్నై.

ECHO OF HIS CALL (ECHO GROUP)

ATA NEHEMIAH BIBLE COLLEGE CHENNAI — Regd. Candidate for Membership — ECHO OF HIS CALL ★ Estd. 1969

మీడియమ్: హింది /తమిళ్

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 53 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

**సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : ఒక సంవత్సరము**

**సర్టిఫికేట్ ఇన్ థియాలజీ : రెండు సంవత్సరములు**

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

**Contact : The Chairman, Nehemiah Bible College.**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

✶ ONLINE CLASSES ARE AVAILABLE ✶

GREAT COMMISSION PARTNERS

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## ఫిబ్రవరి 19 2022 నుండి మార్చి 18 2022 వరకు

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## దేవుడు తన పనిలో ఉన్నాడు!

### స్తుతించుట కొరకు విషయాలు

ఫిబ్రవరి 19 : మా ప్రధాన సంఘమును సువార్తపట్ల భారము కలిగినవారితో నింపినందుకు దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 20 : 1969వ సంవత్సరమునుండి మాసపత్రిక పరిచర్య పట్ల మా సమర్పణను దేవుడు అత్యధికమైన ఆశీర్వాదముతో నింపినందుకు దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 21 : మా బైబిల్‌కోర్ మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సులకు నూతన విధ్యార్థులను అనుగ్రహించినందుకు దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 22 : మా ప్రతిధ్వనించు పిలుపు ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 23 : మా సెయింట్ పాల్ మెట్రిక్యులేషన్ పాఠశాల యొక్క ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బందిని బట్టి దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 24 : మా ప్రార్థన భాగస్వాములు, చందా భాగాస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబములను బట్టి దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 25 : మా పనివారిమీద తన విస్తారమైన ఆశీర్వాదములను కుమ్మరించినందుకు దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 26 : కాపరులు మరియు అన్ని సంఘముల సభ్యులను బట్టి దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 27 : మా సువార్త ముద్రణాయంత్రము నందు 16 భాషలలో ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ముద్రించుటకు బలపరచినందుకు దేవుని స్తుతించుడి.

ఫిబ్రవరి 28 : గత నెలలో మా అవసరతలను తీర్చినందుకు దేవుని స్తుతించుడి.

మార్చి 01 : మా సువార్త ముద్రణాయంత్రము మరియు దాని కార్యక్రమములు నిరంతరము శక్తివంతమైన పనివారితో కొనసాగుతు ఉన్నాయి.

మార్చి 02 : మా హింది ఆన్‌లైన్ వేదాంత కోర్సులను బట్టి దేవుని స్తుతించుడి.

మార్చి 03 : మన ప్రభువైన దేవుడు మా సీనియర్ పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అయన కుటుంబమును సమస్త కీడుల నుండి కాపాడుచున్నందుకు దేవుని స్తుతించుడి.

### ప్రార్థించుటకొరకు విషయాలు

మార్చి 04 : అన్ని క్రైస్తవ సంస్థలమీద ఆశీర్వాదము మరియు కాపుదల కొరకు ప్రార్థించుము.

మార్చి 05 : అన్ని దేశాల ఐక్యత మరియు సమాధానము కొరకు ప్రార్థించుము.

మార్చి 06 : మా సిబ్బంది యొక్క ఆరోగ్యము కొరకు ప్రార్థించుము.

మార్చి 07 : భారతదేశములో సువార్త అందని ప్రదేశములకు సువార్త చేరుటలో దేవుడు బలపరచునట్లు ప్రార్థించుము.

మార్చి 08 : మా భాగస్వాములు మరియు రాష్ట్ర కో- ఆర్డినేటర్ల కొరకు ప్రార్థించుము.

మార్చి 09 : మా ఆంగ్ల ఉపసంపాదకుడు, సహోదరుడు యమ్. పాల్‌రాజ్ యొక్క ఆరోగ్యము కొరకు ప్రార్థించుము.

మార్చి 10 : మా పరిచర్య కార్యక్రమములన్నిటిని బట్టి దేవుని ప్రార్థించుము.

మార్చి 11 : ప్రపంచములోని స్త్రీలు మరియు పిల్లల యొక్క క్షేమము కొరకు ప్రార్థించుము.

మార్చి 12 : దేవుడు ఈ నెలలో మా అవసరతలన్నిటిని తీర్చునట్లు ప్రార్థించుము.

మార్చి 13 : ప్రపంచములోనుండి కరోనా వైరస్ పూర్తిగా తొలగిపోవునట్లు దేవుని కనికరము కొరకై ప్రార్థించుము.

మార్చి 14 : ఈ 2022వ నూతన సంవత్సరమునందు విస్తారమైన దేవుని కనికరముల కొరకు ప్రార్థించుము.

మార్చి 15 : మన భారతదేశమును మరియు దాని ఆర్థిక పరిస్థితిని దేవుడు ఆశీర్వదించునట్లు ప్రార్థించుము.

మార్చి 16 : ప్రపంచమంతట ఉన్న ప్రజలందరి క్షేమము కొరకు ప్రార్థించుము.

మార్చి 17 : ఒమిక్రాన్ మహమ్మారి నుండి మనలందరిని దేవుడు కాపాడునట్లు ప్రార్థించుము.

మార్చి 18 : మా సీనియర్ పాస్టర్ మరియు ఆయన కుటుంబ సభ్యులను అన్ని విధములైన కీడులనుండి దేవుడు కాపాడునట్లు ప్రార్థించుము.

4వ పేజి తరువాయి భాగము.....

కాబట్టి, దేవుడు కల్దీయుల దేశమునుండి ఒక నీతిమంతుడిని ఎన్నుకొన్నాడు ఏలయనగా భక్తిగల తరమువారు ఆయనను తరము వెంబడి తరము సేవించుటకు (కీర్తనలు 22 : 30). కాబట్టి, అబ్రాహాము రాజైన దావీదు మరియు యేసుక్రీస్తులతో కూడ ఉంచబడ్డాడు! దీర్ఘకాలికుడైన మనిషి!

## రాజైన దావీదు!

ఇశ్రాయేలు ప్రజలకు దేవుడు రాజైయున్నాడు మరియు సమూయేలు చివరి న్యాయాధిపతి మరియు ప్రవక్తయైయున్నాడు. ఇశ్రాయేలు ప్రజలు సమూయేలు దగ్గరికి వచ్చి ఇతర రాజ్యములవలె వారిని నడిపించి మరియు పోరాటము చేయుటకు రాజు కావాలని కోరుకున్నారు. సమూయేలు ఈ విషయమై సంతోషముగా లేడు. యెహోవా సమూయేలునకు సెలవిచ్చినదేమనగా- జనులు నీతో చెప్పిన మాటలన్నిటి ప్రకారము జరిగింపుము, వారు నిన్ను విసర్జించలేదు గాని తమ్మును ఏలకుండ నన్నే విసర్జించియున్నారు (1సమూయేలు 8 : 7). కాబట్టి, బెన్యామీయుడు మరియు కీషు కుమారుడైన సౌలు ఇశ్రాయేలీయులకు రాజుగా ఎన్నుకొనబడ్డాడు.

ప్రభువు సమూయేలుతో మాట్లాడి అమాలేకీయులను శిక్షించుమని సౌలును అడిగాడు ఏలయనగా అమాలేకీయులు ఇశ్రాయేలీయులకు చేసినది నాకు జ్ఞాపకమే, వారు ఐగుప్తులోనుండి రాగానే అమాలేకీయులు వారికి విరోధులై మార్గమందు వారిమీదికి వచ్చిరిగదా. సౌలు సమస్తమును నాశనము చేయాలని మరియు దేనిని విడిచిపెట్టకూడదనియు దేవుడు కోరుకున్నాడు. సౌలు మరియు అతని సైన్యము అమాలేకీయులపై దాడిచేసి వారి రాజైన అగాగును సజీవముగా పట్టుకొని మిగిలినవారినందరిని నిర్మూలము చేశారు. వారు అగాగును మరియు గొఱ్ఱెలలో క్రొవ్వినవాటిని, ఎద్దులను, గొఱ్ఱెలను మరియు చక్కగా ఉన్నవాటిని నిర్మూలించకుండ ఉంచారు. వారు తృణీకరింపబడినవాటిని మరియు విలువలేనివాటిని నాశనము చేశారు.

ప్రభువు వాక్యము సమూయేలునకు ప్రత్యక్షమై సెలవిచ్చినదేమనగా, సౌలు నన్ను అనుసరింపక వెనుకతీసి నా ఆజ్ఞలను గైకొనకపోయెను గనుక అతనిని రాజుగా నిర్ణయించినందుకు నేను పశ్చాత్తాప పడుచున్నాను (1 సమూయేలు 15:11). సౌలు సమూయేలును చూచినప్పుడు, ప్రభువు ఆజ్ఞను తాను నెరవేర్చాడని చెప్పాడు. అప్పుడు సమూయేలు- అలాగైతే నాకు వినబడుచున్న గొఱ్ఱెల అరుపులును ఎడ్ల రంకెలును ఎక్కడివి అని అడిగెను ( 1 సమూయేలు 15:14). సౌలు సమూయేలుతో - ప్రభువునకు బలి అర్పించుటకు వాటిని తీసుకొనివచ్చానని చెప్పాడు. అయితే సమూయేలు సౌలుతో సెలవిచ్చినదేమనగా-తాను సెలవిచ్చిన ఆజ్ఞను ఒకడు గైకొనుటవలన యెహోవా సంతోషించునట్లు, ఒకడు దహన బలులను అర్పించుటవలన ఆయన సంతోషించునా? ఆలోచించుము, బలులు అర్పించుటకంటె ఆజ్ఞను గైకొనుటయు, పొట్టేళ్ల క్రొవ్వు అర్పించుటకంటె మాట వినుటయు శ్రేష్ఠము. తిరుగుబాటు చేయుట సోదెచెప్పుట యను పాపముతో సమానము, మూర్ఖతను అగపరచుట మాయావిగ్రహము గృహదేవతలను పూజించుటతో సమానము. యెహోవా ఆజ్ఞను నీవు విసర్జింతివి గనుక నీవు రాజుగా ఉండకుండ ఆయన నిన్ను విసర్జించెను ( 1 సమూయేలు 15 : 22,23).

## దావీదు అభిషేకించబడిన రాజు!

సమూయేలు సౌలుకొరకు చింతించుచు ఉండెను. నీవు ఎంతకాలము సౌలుకొరకు చింతించుదువు? అని ప్రభువు సమూయేలుతో చెప్పి, నీ కొమ్మును తైలముతో నింపుము మరియు బెత్లేహేమీయుడైన యెష్షయి దగ్గరకు వెళ్లి అతని కుమారులలో ఒకరిని అభిషేకించుమని చెప్పెను. సమూయేలు బెత్లేహేమునకు వెళ్లి ఎన్నుకొను పద్ధతిని ప్రారంభము చేశాడు. యెష్షయి 8 మంది కుమారులను కలిగియుండెను చివరివాడు దావీదు, ఇతడు తన తండ్రి మందను కాయుటకు పొలమునకు వెళ్లియుండెను. సమూయేలు పెద్దకుమారుడైన ఏలీయాబునకు ఆకర్షితుడయ్యాడు. అయితే ప్రభువు సెలవిచ్చినదేమనగా, అతని రూపమును అతని ఎత్తును లక్ష్యపెట్టకుము, మనుష్యులు లక్ష్యపెట్టువాటిని యెహోవా లక్ష్యపెట్టడు, నేను అతని త్రోసివేసియున్నాను. మనుష్యులు పై రూపమును లక్ష్య పెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టును ( 1 సమూయేలు 16 :7). ఏడుమంది కుమారులు సమూయేలు ముందునకు వచ్చారు గాని ఒక్కరు ఎన్నుకొనబడలేదు. తరువాత దావీదు పొలములో నుండి పిలువబడ్డాడు. అతడు ఎఱ్ఱనివాడును చక్కని నేత్రములు గలవాడును చూచుటకు సుందరమైనవాడునై యుండెను. ప్రభువు సెలవిచ్చినదేమనగా- లేచి అతనిని అభిషేకించుము నేను కోరుకొనినది ఇతడినే! సమూయేలు అతని సహోదరుల మధ్యలో దావీదును ఎన్నుకొన్నాడు, దేవుని ఆత్మ అతనిమీదికి వచ్చెను. ఇశ్రాయేలు రాజుగా దావీదు అభిషేకించబడినప్పటికి, సౌలు ఇంకను రాజుగా కొనసాగుచు ఉండెను.

## దావీదు గొల్యాతును చంపాడు!

ఆ దినములలో ఫిలిష్తీయులు ఇశ్రాయేలీయులకు వ్యతిరేకముగా వచ్చి శోకోకు మరియు అజేకాకు మధ్యలో దిగియుండిరి. ఇశ్రాయేలీయులు ఏలా లోయలో దిగి ఫిలిష్తీయుల కెదురుగా యుద్ధ పంక్తులు తీర్చిరి. ఉభయులు ఒకరినొకరు ఎదుర్కొన్నప్పుడు, ఫిలిష్తీయుల శిబిరములోనుండి 9.75 ఎత్తు కలిగిన గొల్యాతు తనకు వ్యతిరేకముగా పోరాడుటకు ఇశ్రాయేలీయులలో ఒకరిని ఏర్పరచుకొని పంపాలని సవాలు విసిరాడు. అతడు వారి శిబిరములో నుండి వచ్చి 40 రోజులు రాత్రింబగళ్లు సవాలు చేయుచుండెను.

ఇశ్రాయేలు ప్రజలు ఫిలిష్తీయుని ఎదుర్కొనుటకు ఎవరు ముందుకు రాలేదు అందరు భయాక్రాంతులైరి. యెష్షయి యొక్క ముగ్గురు కుమారులు ఇశ్రాయేలు శిబిరములో ఉండిరి. దావీదు తన సహోదరులకు భోజనము తీసుకొని తన తండ్రి దగ్గరనుండి వస్తు ఉండేవాడు. ఫిలిష్తీయుడైన గొల్యాతు ప్రభువు నామమును తృణీకరించి సవాలుచేయుటను చూశాడు. ఫిలిష్తీయుడిని ఎదురించు వ్యక్తికి తన కుమార్తెను మరియు ఇతర సంపదలను ఇస్తానని సౌలు ప్రకటించియుండెను (1సమూయేలు 17 : 26).

ఫిలిష్తీయుని యొక్క సవాలును గూర్చి దావీదు మాట్లాడుట అతని సహోదరులు విని అతనిని గద్దించారు. అయితే దావీదు నిరుత్సాహపడలేదు. దావీదు సౌలుతో -ఈ ఫిలిష్తీయునిబట్టి యెవరి మనస్సును క్రుంగ నిమిత్తము లేదు. మీ దాసుడనైన నేను వానితో పోట్లాడుదును (1సమూయేలు 17 : 32). అతడు సౌలుతో ఇంకా చెప్పినదేమనగా- మీ దాసుడనైన నేను ఆ సింహమును ఎలుగుబంటిని చంపితినే, జీవముగల దేవుని సైన్యములను తిరస్కరించిన యీ సున్నతిలేని ఫిలిష్తీయుడు వాటిలో ఒకదానివలె అగును ( 1 సమూయేలు 17 : 36). దావీదు ఫిలిష్తీయుడిని చంపుదును అనే నిశ్చయతను కలిగియుండెను మరియు సౌలు దావీదుతో- వెళ్లుము దేవుడు నీతో కూడ ఉండును అని చెప్పాడు.

సౌలు తన సర్వాంగకవచమును దావీదునకు తొడిగించెను. ఈ సామాగ్రి దావీదునకు వాడుకలేదు గనుక వాటిని తీసివేసి తన కఱ్ఱ చేత పట్టుకొని యేటి లోయలో నుండి ఐదు నున్నని రాళ్లను ఏరుకొని తన యొద్దనున్న చిక్కములో ఉంచుకొని వడిసెల చేత పట్టుకొని ఆ ఫిలిష్తీయుని చేరువకు పోయెను.

దావీదు బాలుడుగా ఉండుటను బట్టి మరియు అతని ఆకారమును చూచి గొల్యాతు అతనిని ఎగతాళిచేశాడు. గొల్యాతు తన దేవతల పేరును బట్టి దావీదును శపించాడు. అతని శరీరమును ఆకాశపక్షులకు మరియు పొలములోని జంతువులకు వేస్తానని గొల్యాతు దావీదుతో చెప్పాడు.

దావీదు సెలవిచ్చినదేమనగా-నీవు కత్తియు ఈటెయు బల్లెమును ధరించుకొని నామీదికి వచ్చుచున్నావు అయితే నేను సైన్యములకు అధిపతియగు యెహోవా పేరట నేను నీ మీదికి వచ్చుచున్నాను. ఈ దినమున యెహోవా నిన్ను నా చేతికి అప్పగించును, నేను నిన్ను చంపి నీ తల తెగవేతును, ...... యుద్ధము యెహోవాదే, ఆయన మిమ్మును మా చేతికి అప్పగించునని చెప్పెను ( 1 సమూయేలు 17 : 45-47).

దావీదు ఒక రాయిని తీసుకొని వడిసెలతో విసరి ఆ ఫిలిష్తీయుని నుదుట కొట్టెను. ఆ రాయి వాని నుదురుచొచ్చినందున వాడు నేలను బోర్లపడెను! దావీదు పరుగెత్తిపోయి ఫిలిష్తీయునిమీద నిలుచుండి వాని కత్తి వరదూసి దానితో వాని చంపి వాని తలను తెగవేసెను. వారి నాయకుడు చనిపోవుట ఫిలిష్తీయులు చూచినపుడు,వారు పారిపోయారు! ఇశ్రాయేలువారును యూదా వారును ఫిలిష్తీయులను తరిమారు. దావీదు గొల్యాతు తలను తీసికొని యెరూషలేమునకు దానిని తీసికొనివచ్చెను.

అది విజయము వచ్చిన దినము మరియు ఉత్సవమును జరుపుకొను దినము. ఇశ్రాయేలు పట్టణములలోనుండి స్త్రీలు బయటికి వచ్చి పాటలు పాడుచు నాట్యమాడుచు వారు చెప్పినదేమనగా- సౌలు వేలకొలది దావీదు పదివేలకొలది చంపెను.

సౌలు ఇది విని సంతోషించలేదు దావీదు మీద అసూయను కలిగియుండుటను ప్రారంభించాడు. దావీదును అతి త్వరగా చంపివేయాలని అనుకున్నాడు. అప్పటినుండి దావీదునకు గొప్ప కీర్తి కలిగెను అయితే సౌలు దానిని జీర్ణించు కొనలేకపోయాడు. దావీదు మరి కొంతమందితో కలిసి తన ప్రాణముకొరకై కొండలకు మరియు గుహలకు వెళ్లి దాగుకొన్నాడు. రెండు సందర్భములలో, దావీదు రాజైన సౌలుకు అతి సమీపముగా వచ్చాడు. అయితే దావీదు సౌలునకు ఏ హానియు చేయలేదు. అతడు తన మనుష్యులకు సెలవిచ్చినదేమనగా- ఇతడు యెహోవాచేత అభిషేకము నొందినవాడు గనుక యెహోవాచేత అభిషిక్తుడైన నా ప్రభువునకు నేను ఈ కార్యము చేయను, యెహోవాను బట్టి అతని నేను చంపను (1 సమూయేలు 24 : 6).

తరువాత దావీదు జీపు అరణ్యములోనికి వెళ్ళెను. సౌలు మనుష్యులు అతనిని వెంబండించిరి. దావీదు సౌలునకు అతి సమీపముగా వచ్చెను. అయితే దావీదు తన మనుష్యులతో, ప్రభువుచేత అభిషిక్తుడైన వానికి కీడుచేయవద్దని చెప్పెను! ఈ సమయానికి సమూయేలు చనిపోయాడు మరియు రామాలోని తన ఇంటివద్ద సమాధిచేయబడ్డాడు

షూనేము దగ్గర సౌలునకు వ్యతిరేకముగా ఫిలిష్తీయులు రావటముచేత సౌలునకు చెడు దినములు ప్రారంభమయ్యాయి. సౌలు తన భవిష్యత్తును తెలుసుకోవాలని అనుకొని కర్ణపిశాచముగల ఒక స్త్రీ దగ్గరకు వెళ్ళెను. అతడు ఒక చెడు వార్తతో వచ్చాడు. యుద్ధము ప్రారంభమయినది, దానిలో సౌలు మరియు అతని ఇద్దరు కుమారులు చంపబడ్డారు. దావీదు జిక్లాగు దగ్గర ఉండెను.

అప్పుడు దావీదు యెహోవాయొద్ద, యూదా పట్టణములలో ఏ పట్టణమునకైనను వెళ్లెదనా? అని విచారణచేసెను. హెబ్రోను వరకు వెళ్లుమని ప్రభువు అతనితో చెప్పెను. హెబ్రోనువద్ద, యూదా మనుష్యులు వచ్చి దావీదును యూదులమీద రాజుగా అభిషేకించారు! దావీదు 30 సంవత్సరముల వయస్సు కలిగియుండెను ఆ సమయములో. తరువాత ఇశ్రాయేలీయులు కూడ దావీదును కలసి నిబంధనను చేసుకున్నారు. వారు దావీదును ఇశ్రాయేలీయులందరిమీద రాజుగా ఒప్పుకున్నారు. దావీదు ఇశ్రాయేలీయులను 40 సంవత్సరములను పరిపాలించాడు! దావీదు మరియు అతని మనుష్యులు యెరూషలేమునకు వ్యతిరేకముగా వెళ్ళి, దానిని బంధించి ఇశ్రాయేలు దేశమంతటికీ రాజధానిగా చేశారు.

వాస్తవమునకు ఇశ్రాయేలీయులకు దావీదు రాజుగా ఉండాలనేది ప్రభువు సహజముగా ఎన్నుకొనిన విషయము. వారి మొండి పట్టుదలతో అడిగినప్పుడు, సౌలు రాజుగా ఉండుటకు దేవుడు అనుమతించాడు. ఇది దేవుని చిత్తము కాదు.

## రాజైన దావీదు యొక్క సద్గుణములు!

1. దావీదు అన్ని విషయములలో దేవునికి స్తుతులు చెల్లించాడు. దేవుని మహిమార్థమై 73 కీర్తనలు వ్రాశాడు.

2. ఫిలిష్తీ దేశములో ఉండుటకు అబీమెలెకు చేత అనుమతి అతనికి నిరాకరించబడిన సమయములో కూడ, దావీదు ప్రభువును స్తుతించాడు, నేనెల్లప్పుడు యెహోవాను సన్నుతించెదను. నిత్యము ఆయన కీర్తి నా నోట నుండును ( కీర్తనలు 34 : 1).

3. దేవుడు అతనిని రాజుగా చేసినందుకు అతడు ఆయన పట్ల కృతజ్ఞుడిగా ఉన్నాడు. పాడిగొఱ్ఱెలను వెంబండించుట మాన్పించి తన ప్రజలైన యాకోబును, తన స్వాస్థ్యమైన ఇశ్రాయేలును మేపుటకై ఆయన అతనిని రప్పించెను. అతడు యథార్థహృదయుడై వారిని పాలించెను కార్యములయందు నేర్పరియై వారిని నడిపించెను ( కీర్తనలు 78 : 71,72).

4. అతడు నా యిష్టానుసారుడైన మనుష్యుడు, అతడు నా ఉద్దేశ్యములన్నియు నెరవేర్చునని చెప్పి అతనిని గూర్చి సాక్ష్యమిచ్చెను ( అపొస్తలుల ..... 13 : 22).

5. దావీదు దాదాపు చుట్టు ప్రక్కల ఉన్న వారినందరిని ఓడించి పన్ను చెల్లించునట్లుగా చేశాడు. యుద్ధమునకు వెళ్లుటకు ముందు దేవుని యొద్ద విచారణ చేయుటలో ఎప్పుడు విఫలము కాలేదు. ప్రభువు అతనికొరకు యుద్ధము చేశాడు.

6. యౌవనస్థునిగా, అతడు సింహమును మరియు ఎలుగుబంటిని తన స్వంత చేతులతో అవి గొఱ్ఱెలను తినుటకు వచ్చిన సమయములో వాటిని చీల్చివేశాడు. అతడు తన స్వంత ప్రాణమును గూర్చి ఆలోచింపలేదు. మంచి కాపరి తన గొఱ్ఱెల కొరకు తన ప్రాణము పెట్టును. ఈ వైఖరి దావీదును రాజుగా చేయుటకు ప్రభువును ప్రేరేపించినది.

7. అతడు తన క్రింద ఉన్న వారికి పరిపాలనను అప్పగించాడు మరియు అతడు ఇశ్రాయేలీయులలో ఎప్పటికి ఉత్తమమైన రాజుగా ఉండెను. అతని దినములలో ప్రజలు సంతోషముగా ఉండిరి!

8. అతని మరణము తరువాత అతని సంతానమును నియమిస్తానని అతని రాజ్యమును స్థిరపరచుదునని ప్రభువు దావీదునకు వాగ్దానము చేశాడు. అతని సంతానము ప్రభువుకొరకు ఒక దేవాలయమును కట్టును మరియు ప్రభువు అతని రాజ్యమును నిరంతరము స్థిరపరచును.

9. అయినప్పటికి, దావీదు నిందారహితుడిగా ఉండలేకపోయాడు. తన భవనమునకు దగ్గర నివసించిన హిత్తీయురాలైన ఊరియాకు భార్యయైన బత్షెబా విషయములో అతి దుర్మార్గమైన పనిని చేశాడు. ఆమె భర్త యుద్ధమునకు వెళ్లాడు. దావీదు తన భవనముమీద అటు ఇటు తిరుగుచున్న సమయములో, స్నానము చేయుచున్న స్త్రీని చూశాడు.

అతని కళ్లు ఆమెమీద పడ్డాయి. ఆమెను తన నగరమునకు తీసుకొని రమ్మని అతడు తన దాసులను పంపించాడు. అతడు ఆమెతో శయనించి తిరిగి పంపించాడు. ఆమె గర్భవతి అన్న విషయము తాను విన్నప్పుడు, నెమ్మదిలేనివాడై ఆమె భర్తను చంపించాలని కోరుకున్నాడు. అతడు కుయుక్తులతో అతనిని చంపించాడు. ప్రవక్తయైన నాతాను ఈ విషయమును దావీదు దగ్గరకు తీసుకొని వచ్చాడు. దావీదు తన పాపమును అంగీకరించి, ఏడ్చి మరియు విలపించాడు. “అయితే అతడు దేవునికి” హృదయానుసారుడైనప్పటికి దేవుని నుండి శిక్షను అతడు అనుభవించవలసి యుండేది. శిక్ష చాలా కఠినముగా ఉండేది. దావీదు తన పాపమును ఒప్పుకొని ప్రభువునుండి క్షమాపణను వెదకాడు. ప్రభువు తన విస్తారమైన కృపచేత క్షమించాడు.

రాజైన దావీదు అన్ని విధములుగా ఇశ్రాయేలీయులలో గొప్ప రాజైయుండెను. అతడు తీరికలేనివాడుగా ఉన్నప్పటికి, అతడు ప్రభువుతో నడిచాడు. అతడు రాజు మరియు యాజకునిగా ఉండెను, యాజకునిగా ప్రభువు మందసమును యెరూషలేమునకు తరలించు చున్న కొంత కాలము ఉండెను. దావీదు యేసుక్రీస్తు వంశావళిలో ఉన్నతమైన స్థానమునకు అర్హుడైయున్నాడు.

## యేసుక్రీస్తు!

యేసుక్రీస్తు దేవుడు. ఆయన త్రిత్వములో ఒకరు, దేవుని కుమారుడిగా పిలువబడ్డాడు. రాజుల రాజుగా మరియు ప్రభువుల ప్రభువుగా ఉండబోవుచున్న మెస్సీయా ఆయన. ఆయన రాజు మరియు యాజకుడైయున్నాడు. లోకపాపము తీసివేయుటకొరకై సిలువమీద బలియైన గొఱ్ఱెపిల్ల. తరువాత ఆయన రాజుగా మరియు ప్రధానయాజకునిగా అనగా మెల్కీసెదెకు యొక్క రెండు కార్యములతో వస్తాడు. ఆయన మెల్కీసెదెకు కన్న గొప్పవాడు, ఆదియు అంతము లేనివాడు. పునరుత్థాడైన యేసు ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున కూర్చొనియున్నాడు (కీర్తనలు 110 : 1).

## సర్వాధికారములు యేసునకు ఇవ్వబడ్డాయి!

లోకమునకు తీర్పు తీర్చు అధికారమును దేవుడు యేసునకు ఇచ్చియున్నాడు (యోహాను 5: 22). తండ్రి సమస్తమును తన చేతికి అప్పగించాడనియు, తాను దేవునియొద్దనుండి బయలుదేరి వచ్చాడనియు తిరిగి ఆయన యొద్దకు వెళ్లాలనియు యేసు ఎరుగును. ఆయన తన శిష్యులను పాదములను కడుగుట ప్రారంభించి తనను తాను తగ్గించుకొనెను (యోహాను 13 : 3-5). పునరుత్థానుడైన యేసు తన శిష్యులయెదుట ప్రకటించినదేమనగా, పరలోకమందును భూమిమీదను సర్వాధికారము నాకు ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేసి తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములో వారికి బాప్తిస్మము ఇవ్వుము (మత్తయి 28 : 18,19).

## యేసు మరల వచ్చును!

హేబేలు మొదలుకొని బాప్తిస్మమిచ్చు యోహానువరకు నీతిమంతులందరు పరదైసులో విశ్రాంతి తీసుకొనుచున్నారు. అదే విధముగా నూతన నిబంధన కాలములోని చనిపోయిన విశ్వాసులు కూడ పరదైసులో విశ్రాంతి తీసికొనుచున్నారు. బైబిల్ సెలవిచ్చునదేమనగా- ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్ధముతోను, దేవుని బూరతోను పరలోకమునుండి ప్రభువు దిగివచ్చును, క్రీస్తునందుండి మృతులైనవారు మొదట లేతురు ఆ మీదట సజీవులమై నిలిచి యుండు మనము వారితో కూడ ఏకముగా ప్రభువును ఎదుర్కొనుటకు ఆకాశమండలమునకు మేఘములమీద కొనిపోబడుదుము. కాగా మనము సదాకాలము ప్రభువుతో కూడ ఉందుము ( 1 థెస్సలోనిక....4 : 16-17).

ప్రభువు కాలము ఎవరికి బయలుపరచ బడలేదు. తండ్రి మాత్రమే ఎరుగును. క్రీస్తు విరోధి రాకమునుపే క్రీస్తు వచ్చునని కొందరు చెప్పుదురు, అప్పుడు ఏర్పరచబడినవారు క్రీస్తు విరోధిని మరియు అతని క్రూరమైన పరిపాలనను ఎదుర్కొనరు అని చెప్పుదురు. కొందరు 2వ థెస్సలోనిక....2.3వ వచనమును ఉదహరించుదురు- మొదట భ్రష్టత్వము సంభవించి నాశన పాత్రుడగు పాపపురుషుడు బయలుపడితేనే గాని ఆ దినము రాదు. ఏది ఏమైనా, తన యందు విశ్వాసముంచి చనిపోయిన నీతిమంతులను తీసుకొనిపోవుటకు ఆయన వచ్చును. ఇది అనూహ్యమైనది. లోకఆరంభము మొదలుకొని అనగా ఆదాము నుండి క్రీస్తు రెండవ రాకడవరకు 6,000 సంవత్సరములకు పైగా గడిచిపోయాయి.

దేవుని రాజ్యము కొరకు ప్రభువైన యేసుక్రీస్తు మరొక అనూహ్యమైన క్రియ కొరకు దృష్టియుంచియున్నాడు. 12 గోత్రములనుండి 1,44,000 మంది అనగా ప్రతి గోత్రము నుండి 12,000 మంది రూపించబడుదురు. వీరిలో ప్రతి ఒక్కరు దేవదూతలచేత నుదుటిమీద ముద్రలు వేయించుకొందురు (ప్రకటన...7 : 1-8). ఈ జాబితాలో, దాను గోత్రము కనిపించలేదు ఏలయనగా వారు విస్తారముగా విగ్రహారాధనలో మునిగిపోయారు (ఆది...49 : 17, న్యాయా.....18 :30, 1 రాజులు 12 : 28,29). ఏది ఏమైనా 12 గోత్రములు అదే విధముగా నిలుస్తాయి ఏలయనగా మనష్షే గోత్రము చేర్చబడుతుంది. ఇశ్రాయేలు గోత్రమునకు చెందిన 1,44,000 మందిని ప్రత్యేకముగా ప్రభువు దృష్టించును మరియు వేయియేండ్ల పరిపాలనలో వారు విస్తరించుటకు అనుమతించును. 8 మంది కలిగిన నోవహు కుటుంబము 4,000 సంవత్సరములలో (2001 మరియు 2000) 700 కోట్లకుపైగా అభివృద్ధి చెందారు. అది నోవహు దినము నుండి ఇప్పటి వరకు! కాబట్టి ఈ 1,44,000 మంది 1,000 సంవత్సరములలో 700 కోట్లకంటే ఎక్కువగా అభివృద్ధి చెందుదురు. అక్కడ యేసు రాజుల రాజుగా మరియు ప్రభువుల ప్రభువుగా పరిపాలించును. వేయియేండ్ల పరిపాలన కాలములో, అప్పటికే ఎన్నికైనవారు దేవదూతల వలె నెమ్మదిగా గమనించువారుగా ఉందురు. కాబట్టి, దేవుని రాజ్యము కొరకు, అప్పటికే ఏర్పరచబడినవారు మరియు భవిష్యత్తులో ఏర్పరచబడినవారు అనగా 1,44,000 మంది నుండి అభివృద్ధి పొందినవారిలో ఏర్పరచబడినవారు ఒక అనూహ్యమైన కార్యమును ఏర్పరచుదురు. విస్తారముగా జనులు కూడుకొనుటచేత తండ్రియైన దేవుడు మరియు కుమారుడు సంతోషిస్తారు!

కాబట్టి, అన్ని ప్రమాణములలో యేసుక్రీస్తు రాజుగా మరియు ప్రధానయాజకుడిగా గొప్ప ప్రేమను మరియు ఘనతను మెల్కీసెదెకు కన్న ఎక్కువగా ఆనందించును. దేవుని రాజ్యమైన ఆశ్చర్యకరమైన దేశమునకు దేవుడు మనలను తీసికొనిపోవును గాక (నిత్యత్వము).

************



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## నా పూర్వ చరిత్ర

ప్రతిధ్వనించుపిలుపైన మా మాసపత్రికలో, మేము పాతాళము నుండి రాజభవనము అను ఆర్టికల్‌ను దేవుని విస్తారమైన కృపచేత అనేక సంవత్సరములనుండి ప్రచురించుచున్నాము. అక్కడ ప్రభువైన దేవుడు నన్ను నడిపించిన మార్గములను నేను వ్రాశాను.

నా జీవిత ప్రారంభమునుండి నన్ను లేవనెత్తి నన్ను నడిపించిన ఏకీకృతమైన దేవుని మార్గములను గురించి ఒక పుస్తకమును వ్రాయుటకు నేను పరిశుద్ధాత్మ చేత ప్రేరేపించబడ్డాను. నేను రోగముతో ఉన్నప్పుడు మరియు ఇతర సందర్భములలో నేను దేవునితో చేసిన మ్రొక్కుబడులు మరియు నా చదువరులలో కొందరియొక్క బలమైన కోరికలచేత నేను ఈ పుస్తకమును వ్రాయుట ప్రారంభము చేయుటకు ప్రేరేపితుడనైతిని.

ఈ కార్యము అనేక సంవత్సరములు ఆలస్యమయినది. అనుకోకుండ 2021 డిశంబర్ 05వ తేది ఆదివారము సాయంకాలము మేము స్నేహితుల ఆదివారమును మరియు నా కుమారుడైన పాస్టర్ అలెక్స్ శ్యాంసన్ శ్యామ్ పుట్టినరోజును జరుపుకొను కార్యక్రమమును కలిగియుంటిమి. ఆ కార్యక్రమములో పాలుపొందిన తరువాత నేను రాత్రి 12 గంటలకు నిద్రించుటకు వెళ్లాను. నా అంతరంగిక భావములతో మరియు కలలతో దాదాపు 3 గంటలు పరిశుద్ధాత్ముడు వ్యవహరించుచుండెను.

సరిగ్గా తెల్లవారుజామున 3 గంటలకు, ప్రభువైన యేసుక్రీస్తు నేను లేవడానికి సహాయము చేసి, ఈ పనిని చేయుటకు ప్రారంభము చేశాడు. నా మనో నేత్రముల ముందు ప్రభువు క్రింది వచనమును తీసుకొనివచ్చాడు.

అతడు ఒంటరిగా ఉండగా నేను అతని పిలిచితిని అతనిని ఆశీర్వదించి అతనిని పెక్కుమంది యగునట్లు చేసితిని (యెషయా 51:2).

తరువాత నేను బైబిలును, పుస్తకమును మరియు కలమును తీసుకొనుటకు నన్ను ఆయన బలవంతము చేసెను. నేను మోకరించి ప్రియమైన తండ్రి! నేను మీకు లోబడి నా నిజమైన జీవిత చరిత్రను వ్రాయుటకు నన్ను నేను అప్పగించుకొందును అని చెప్పాను. ఈ పుస్తకమును వ్రాయుట పూర్తి చేయువరకు మీ కృపచేత నన్ను కాపాడుము మరియు అనేక భాషలలో ప్రచురించుటకు సహాయము చేయుమని చెప్పాను. ఈ పనిని ప్రారంభము చేయుటకు ప్రభువు నాకు విశ్వాసమును అనుగ్రహించాడు.

నా బాల్య దినములలోని చిత్రాలు నేను కలిగియుండలేదు. కాబట్టి, మా కార్యాలయములోని పనిచేయుచున్న నా సహకారియైన డైసి రాణిని ఊహచిత్రాలను గీయుమని అడుగుటకు ప్రభువు నన్ను ప్రేరేపించాడు. ఆమె కూడ ఆ పనికొరకు ముందుకు వచ్చినది.

నేను ఈ పరిస్థితుల మధ్యలో ఈ పుస్తకమును వ్రాయుటకు ప్రారంభము చేశాను.

## నా బాల్యదశ

నా తల్లియైనటువంటి రోజెలెట్ కన్యాకుమారి జిల్లాలోని నెయ్యూరునందు ఉన్న నెల్లారైక్కోనమ్‌నకు చెందినది, ఈ జిల్లా దక్షిణభారతదేశమునకు చెందినది. నా ముత్తాత, శ్రీ. మార్తాండన్ చాలా భక్తి కలిగిన హిందు భక్తుడు. అతని కుమారుడు, అనగా నా తాతయైన శ్రీ. నారాయణన్ కూడ సమర్పణ కలిగిన హిందువుడు. దినములు గడిచిన కొలది, వారు దక్షిణ భారతదేశపు సంఘము ద్వార క్రైస్తవులు అయ్యారు. నా తాతపేరు నతానియేలుగా మార్చబడినది. ఆయన జ్ఞానప్పు అనే పేరు కలిగిన యౌవనస్థురాలిని వివాహము చేసు కున్నాడు. ఈమె కోలాచెల్‌నకు చెందినది- దక్షిణ భారత. దేశపు ఉదైయార్విలై సంఘము. వారి మొదటి కూతురు నా తల్లియైనటువంటి రోజెలెట్.

నా తండ్రిపేరు శ్రీ. సెల్వదాస్ మరియు అతని తండ్రి ( నా తాత), శ్రీ. సమూయేలు నెయ్యూరులోని దక్షిణ భారతదేశపు సంఘము, నెల్లారైకోన్నమ్ యొక్క సభ్యుడు. నా తండ్రి యొక్క తల్లి శ్రీమతి. ముథామ్మల్, ఈమె పల్లియాడికి చెందినది మరియు ఈమె విశ్వాసి. నా తాతయైన శ్రీ. సమూయేలు కాంపౌండర్‌గా నెయ్యూరులోని దక్షిణ భారతదేశపు సంఘమునకు చెందిన వైద్యశాలలో అతడు యూరోపియన్ వైద్యుడైన సమేర్వేల్ క్రింద పని చేసే అవకాశమును కలిగియుండెను.


## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.



The Chairman, Nehemiah Bible College,
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

ఈ వైద్యుడు ప్రపంచములోని ఎత్తైన పర్వతమును ఎక్కిన రికార్డును నెలకొల్పాడు. నా తాతగారు తన వైద్య పరిచర్యను దేవుని పరిచర్యగ భావించి తన పిల్లలకు మరియు సంఘమునకు మాదిరిగా జీవించాడు. నా అమ్మ నాన్న తలిదండ్రులు నా జీవితములో బలమైన ఆత్మ సంబంధమై పునాదులను వేశారు.

(will continue .....)

************

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

Branch : **Triplicane, Chennai-5**
Name : **S. Sam Selva Raj**
A/C No. : **1023 2934 679**
IFSC : **SBIN 00 00 249**
SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

Branch : **Anna Salai, Chennai-6**
Name : **Echo of His Call**
A/C No. : **6038 0502 2319**
IFSC : **ICIC 000 6038**

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

Branch : **Triplicane, Chennai-5**
Name : **Echo of His Call Educational Trust**
A/C No. : **1023 2923 805**
IFSC : **SBIN 00 00 249**

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

E.mail : sam@echoofhiscall.org

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-      జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :
ECHO OF HIS CALL
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATIONS BY ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 7th FEBRUARY, 2022
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by him at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No. 18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**